# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 361 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 19-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





# సైబర్ సేఫ్టీలో తెలంగాణ నెంబర్ 1

- సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం
- ఎక్కడోండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. -మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం ఎంపికపై నేడు బీజేపీ భేటీ

- పర్వేశ్ వర్మవైపూ బీజేపీ నేతల మొగ్గు
- రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ,
ఈ నెల 20 ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరనుందని సమాచారం. సిఎం అబ్యర్తి ఎంపిక సోమవారమే జరగాల్సి ఉన్నా..దానిని 19కి వాయిదా వేశారు. బుధవారం -మిగతా 2 లో



## ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలు నగరబాట..

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో -మిగతా 2 లో




## పంటల రక్షణకు మరో పథకం

- తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త
- పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం పెట్టో యోచన
- డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ -మిగతా 2 లో

## రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

### కేసీఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కేటీఆర్ విమర్శలు


రంగారెడ్డి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, -మిగతా 2 లో



## భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం

- పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్
పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలుకు భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి.. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్ళైనా విధివిధానాలు -మిగతా 2 లో




## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

- తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్
- కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య

ప్రయాగ్‌రాజ్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. -మిగతా 2 లో

## కుంభమేళాకు భారీగా భక్తుల రాక

- 55 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటన



ప్రయాగరాజ్,
ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలివస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం -మిగతా 2 లో

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ నెం 1

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్ముని తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళు ్ల కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు.14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

(మొదటి తరువాయి)

సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల రక్షణకు మరో పథకం

(మొదటి తరువాయి)

ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

(మొదటి తరువాయి)

ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

# కుంభమేళాకు భారీగా భక్తుల రాక

(మొదటి తరువాయి)

పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుంభమేళాలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. సంబంధిత ఫొటోను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. మహా కుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత, ఆధ్యాత్మిక వేడుక అన్నారు. సనాతన సంప్రదాయం, వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా, సౌభాగ్యంగా ఉండాలని గంగామాతను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే గడ్కరీ దంపతులు కూడా పుణ్యస్నానాలు ఆచరించారు.

# ఢిల్లీ సీఎం ఎంపికపై నేడు బీజేపీ భేటీ

(మొదటి తరువాయి)

జరిగే భేటీలో సిఎం ఎంపిక జరగవచ్చు. 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది.

ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 20న గురువారం సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణస్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్రమంత్రులు, భాజపా అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరవుఉతన్నట్లు సమాచారం. వీరితోపాటు దిల్లీకి చెందిన పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ ధీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తేల్చలేదు. మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్‌వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు. బుధవారం భాజపా శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు. దీంతో లాంఛనం పూర్తి కానుంది. ఆ తరవాత సిఎం గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.

# ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

(మొదటి తరువాయి)

సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.ం

## భూ భారతి విధివిధానాలు
# రూపొందిస్తున్నాం



(మొదటి తరువాయి)

రూపొందించలేదన్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి 2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

## తెలుగు పంచాంగం 19/2/2025,బుధవారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:44
సూర్యాస్తమయం: సాయంత్రం 6:15
**తిథి:**
కృష్ణ పక్ష షష్ఠి
ప్రారంభం: ఫిబ్రవరి 18 ఉదయం 4:53
ముగింపు: ఫిబ్రవరి 19 ఉదయం 7:32
కృష్ణ పక్ష సప్తమి
ప్రారంభం: ఫిబ్రవరి 19 ఉదయం 7:32
ముగింపు: ఫిబ్రవరి 20 ఉదయం 9:58
**నక్షత్రం:**
స్వాతి
ప్రారంభం: ఫిబ్రవరి 18 ఉదయం 7:35
ముగింపు: ఫిబ్రవరి 19 ఉదయం 10:39
విశాఖ
ప్రారంభం: ఫిబ్రవరి 19 ఉదయం 10:39
ముగింపు: ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 1:30
**శుభ సమయాలు:**
అమృతకాలం: రాత్రి 3:39 నుండి ఉదయం 5:27 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: మధ్యాహ్నం 12:30 నుండి 1:56 వరకు
యమగండం: ఉదయం 8:10 నుండి 9:37 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:06 నుండి 12:52 వరకు
వర్జ్యం: సాయంత్రం 4:55 నుండి 6:42 వరకు
**పండితుల సూచన:**
బుధవారం రోజున విష్ణు మరియు గణపతి పూజలు శ్రేయస్సును అందిస్తాయి.

# ఆర్టీసీ బస్సులు ఓవర్ లోడ్ - ఇబ్బందుల్లో ప్రయాణికులు





**యాచారం, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆర్టీసీ బస్సుల ఉచిత బస్సు స్కీం కారణంగా విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉపాధి కూలీలు మరియు ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆమనగల్ నుండి మేడిపల్లి హైదరాబాద్ మరియు ఆమనగల్ నుండి మేడిపల్లి మాల్ కు సరిపడా బస్సులు లేకపోవడం వల్ల, ఉన్న బస్సుల్లో భారీగా ప్రయాణికులు ఉంటున్నారు. మంగళవారం కడ్తాల్ మండలం ముద్విన్, పల్లె చెల్కతండా, యాచారం మండలం మేడిపల్లి నుంచి



జేబిఎస్ వెళ్లే బస్సు, ఉమెన్స్ కాలేజీ నుంచి తాడిపత్రి వెళ్లే బస్సుల్లో సుమారు 100 మంది ప్రయాణికులు ఎక్కడంతో, గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరిమితికి మించి ఎక్కించుకోవడం సరికాదని, ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఆర్టీసీ యాజమాన్యాన్ని అదనపు బస్సులు నడపాలని కోరుతున్నారు. ఈ సమస్యకు త్వరగా పరిష్కారం లభించాలని, ప్రయాణికులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి విమర్శిస్తే ఊరుకునేది లేదు

-కల్వకుర్తి అభివృద్ధి ని అడ్డుకునేందుకే దీక్షలు,ధర్నాలు
-రైతుల పేరుతో కేటీఆర్ దొంగ దీక్షలు
-అధికారం కోల్పోవడం జీర్ణించుకోలేక విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్
-ఫామ్ హౌజ్ కే పరిమితమైన కెసీఆర్
- ప్రగతిని జీర్ణించుకోలేక విషం కక్కుతున్న కేటీఆర్,
- కేటీఆర్ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకో...!
-టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : కల్వకుర్తి అభివృద్ధిని అడ్డుకునేందుకే ధర్నలు, దీక్షలు చేస్తూ ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్యామిలీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాజభోగం అనుభవించి పదవులు పోయిన తర్వాత చిల్లర రాజకీయాలు చేస్తూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆమనగల్లులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం చేసిన రుణ మాఫీ మిత్తేలకే సరిపోయాయి అన్నారు . కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో రూ.47 కోట్లు రైతుల నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల(బీసీ) గణన, ఎస్సీ వర్గీకరణతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల సంక్షే మానికి ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు.రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఫ్రీ బస్, ఆరోగ్యశ్రీ, హాస్టల్ విద్యార్థుల కు మెస్ చార్జీలు,నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్,ఇలా ఎన్నో పథకాలు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాగా 18 గంటలు ముఖ్యమంత్రి కష్టపడి పనిచేస్తున్నారన్నారు ఇప్పటికే కల్వకుర్తి కి ముఖ్యమంత్రి సహకారం తో వందల కోట్ల అభివృద్ధి నిధులు సాధించాం అన్నారు. ముఖ్యమంత్రి మాడ్గుల లో వందల ఎకరాలు కొని రోడ్ వేస్తున్నారని కేటీఆర్ నిరూపించగలరా అని సవాల్ విసిరారు.మా ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి కావొద్దా అని ప్రశ్నించారు నాడు కేసిఆర్ హామీలు ఇచ్చినా ప్లేస్ నుంచే మాట్లాడారు కదా. కేసిఆర్ హామీలు ఏమయ్యాయి అని అన్నారు సర్పంచ్ ల బిల్లుల పాపం, మీదే అన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు యట నరసింహ గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ , బిచ్య నాయక్, పట్టణ అధ్యక్షులు పసుపుల మానయ్య, డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చేగూరు వెంకటేష్,ధనంజయ ఖలీల్, అప్పం శ్రీను, శివలింగం, హలీం,ఖాదర్, కరీం, ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, , మాజీ ఎంపీపీ అనిత విజయ్, కాలే మల్లయ్య,డైరెక్టర్ పాండురంగయ్య, శ్రీశైలం, గాజుల శీను, అంజద్ ఖాన్, రహీం, ఎన్ఎస్ఈ కార్యదర్శి ఫరీద్, సురేష్ నాయక్, మీడియా కన్వీనర్ నాజర్, శీను, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా, శేఖర్ గౌడ్, గాజుల శీను, రఫీ తదితరులు పాల్గొన్నారు

# మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న కేటీఆర్





**కడ్తాల్, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ తల్లిని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాల్ రాజ్, లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, బిఆర్ఎస్ శ్రేణులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం శాలువాలతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థప్రసాదాలు బహుకరించారు. కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలి పంతు నాయక్, ఈ ఓ స్నేహలత, ఆర్పీ భాస్కర్, మాజీ సర్పంచులు లక్ష్మి నరసింహ రెడ్డి, తులసి రామ్ నాయక్, బిఆర్ఎస్ శ్రేణులు ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

# పెద్దగట్టు (గొల్లగట్టు) జాతరలో లింగమంతుల స్వామి దర్శనం



**నల్గొండ, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెద్దగట్టు (గొల్లగట్టు) జాతరలో లింగమంతుల స్వామిని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ నాథ్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ యాదవ్, బాలమల్లేష్ యాదవ్, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు పోచబోయిన ఈశ్వరక్క యాదవ్, దూది మెట్ల సత్తయ్య యాదవ్, డి శ్రీనివాస్ యాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లింగమంతుల స్వామిని దర్శించుకోవడమే కాకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దగట్టు (గొల్లగట్టు) జాతర ఎంతో ఆధ్యాత్మిక భావనతో జరిగే ఈ ఉత్సవంలో యాదవ మహాసభ నాయకులు పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

# దేశవ్యాప్తంగా 'నక్ష' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పట్టణాలు మరియు నగరాల్లోని అణువణువును డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయడంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరైనైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం, మంగళవారం దేశవ్యాప్తంగా 152 మున్సిపాలిటీలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు కింద రెండు లక్షల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో అణువణువును డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయడం, భూమి సంబంధిత రికార్డులను ఆధునికీకరించడం, భూమి సర్వేలను మరింత సరిగ్గా మరియు సులభతరంగా నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఈ చొరవ, భూమి సంబంధిత సమాచారాన్ని డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచడం ద్వారా, భూ సమస్యలు, భూ స్వామిత్వ దావాలు తదితరాలను పరిష్కరించడానికి ఎంతో సహాయపడనుంది.

# కొత్త సెక్యూరిటీ ఫీచర్ తీసుకువచ్చిన ఫోన్ పే

PhonePe

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ ఫోన్ పే, సరికొత్త సెక్యూరిటీ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. క్రెడిట్ మరియు డెబిట్ కార్డుల కోసం డివైజ్ టోకనైజేషన్ సొల్యూషన్స్‌ను ప్రారంభించింది. ఈ టోకనైజేషన్ సొల్యూషన్ ద్వారా వినియోగదారులు బిల్లు చెల్లింపులు, రీచార్జ్, ప్రయాణ టికెట్ల బుకింగ్, బీమా కొనుగోలు, పిన్ కోడ్ ఆధారిత చెల్లింపులు సులభంగా నిర్వహించవచ్చు. ఫోన్ పే ప్రకారం, ఈ ఫీచర్ వలన ప్రతి లావాదేవీ కోసం వినియోగదారులు తమ కార్డు వివరాలను మర్చంట్ వేదికలపై భద్రపరచాల్సిన అవసరం ఉండదు. ఈ డివైజ్ టోకనైజేషన్ సొల్యూషన్ వినియోగదారులందరికీ మరింత సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన చెల్లింపు పద్ధతులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త సెక్యూరిటీ ఫీచర్, వినియోగదారుల సురక్షితతను మరింత పెంచడమే కాకుండా, వారి డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషించనుంది.

# దేవరకొండ హాస్టళ్లలో పరిశుభ్రత లోపం

**– ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్**



**దేవరకొండ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ నియోజకవర్గంలోని పట్టణ కేంద్రంలో గల కొన్ని హాస్టళ్లను మంగళవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ సందర్శించారు. ఈ సందర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ, హాస్టళ్లలో పరిశుభ్రత లేకపోవడం విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ బాయ్స్ హాస్టళ్లలో కనీస పరిశుభ్రత లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రూముల్లో కరెంటు బల్బులు లేకపోవడం, డోర్లు, కిటికీలకు దుప్పట్లు కట్టుకొని పడుకోవడం వల్ల విద్యార్థులు రాత్రి సమయంలో భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. అదేవిధంగా, హాస్టల్లో మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడం, విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్లకుండా చెడు తిరుగుళ్ళు చెయ్యడమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్లు వారానికి రెండు మూడు సార్లు మాత్రమే వచ్చి పోవడం, సరైన మెనూ పాటించడం లేదని విద్యార్థులు తమ ఆవేదనను తెలియజేశారు. ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ, "హాస్టళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని, పరిశుభ్రత లోపం విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమని, హాస్టల్స్ నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని" అన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ సందర్భనలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షులు రోహిత్, శివకుమార్, రాజేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తూరు పెంజర్ల మేకా గూడా,చటాన్ పల్లి, బూర్గుల గ్రామాల పరిధిలో అండర్ పాస్ మార్గాల ఏర్పాటు..

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
-ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తామని వెల్లడి..
-రోడ్డు ప్రమాద నివారణలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ప్రమాదాలకు
-ఆస్కారం ఉన్న ప్రాంతాలలో అండర్ పాస్ మార్గాలను ఏర్పాటు చేయనున్నట్లు
-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు



**షాద్ నగర్,ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 నెంబర్ జాతీయ రహదారి ఉన్న ప్రాంతాలలో కొత్తూరు, పెంజర్ల, మేక గూడా, చటాన్ పల్లి, బూర్గుల గ్రామాల పరిధిలో అండర్ పాస్ మార్గాల అవసరం ఉందన్నారు. అయితే ప్రస్తుతం కేశంపేట్, చటాన్ పల్లి మార్గాలను కలిపేలా ఒక అండర్ పాస్ నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా బూర్గుల, రాయికల్ మార్గాలను కలిపేలా మరో అండర్పాస్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇక జహంగీర్ పేరు దర్గా, నందిగామ మధ్యన ఈ రెండు మార్గాలను కలిపేలా మరో అండర్పాస్ నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు.రూ. 100 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్చి చివరిలో గాని, ఏప్రిల్ మొదటి వారంలో గాని పనులు పూర్తవుతాయని వెల్లడించారు. ఆయా ప్రాంతాలలో వరుస క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని, ఆయన స్పందించి దీనికోసం నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. త్వరలో మిగతా చోట్ల కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపడతామని వెల్లడించారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## చారకొండలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ప్రారంభం



**చారకొండ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ఈరోజు ఆటో యూనియన్ సహకారంతో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గై క్యాడ్ రంగనాథ్ వైభవ్, డిఎస్పి, సిఐ మరియు ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు మల్లేష్, గౌస్, రాములు, ఆంజనేయులు, మహ్మద్ ఆరెకట, రాములు, కురుమయ్య, అరగంటి ఆంజనేయులు, అక్కి తిరుపతయ్య, వెల్జాల్ సుల్తాన్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, మహమ్మద్ ఖలీల్, కలమంద గెల్వెయ్య, కృష్ణ, కాళ్ళ శివ, ఎండి సిరాజ్, కంబాలపల్లి మైపాల్, అంకెల దయ, అంకిళ్ల గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో గుండెపోటుతో భక్తుడు మృతి



**తిరుపతి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిరుమల శ్రీవారి దర్శనానికి నడక మార్గంలో వెళుతున్న షాద్ నగర్‌కు చెందిన వెంకటేశ్ అనే భక్తుడు 200వ మెట్టులో కుప్పకూలి మృతి చెందారు.
వారు నడక మార్గంలో 200వ మెట్టుకు చేరుకోగానే, ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఈ ఘటనను గమనించిన ఇతర భక్తులు వెంటనే హుటాహుటిన చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందేలోపే వెంకటేశ్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. వెంకటేశ్ స్వస్థలం రంగారెడ్డి జిల్లా చౌదరిగూడా మండలం ఇంద్రనగర్ గ్రామం అని గుర్తించారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, భక్తుని మృతి శ్రీవారి దర్శనం మార్గంలో తీవ్ర విషాదం సృష్టించింది.

# ఫార్ములా ఈ రేస్ కేసు నుంచి దృష్టి మళ్లించేందుకు రైతుల పై కేటీఆర్ కపట ప్రేమ

**– విజయ్ కుమార్ రెడ్డి**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు ఫార్ములా ఈ రేస్ కేసు నుంచి దృష్టి మళ్లించేందుకు రైతుల ధర్నాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి కేటీఆర్ రైతుల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని, గత పది సంవత్సరాల అధికారంలో రైతుల సమస్యల గురించి ఎప్పుడూ మాట్లాడలేదని, ఇప్పుడు రైతు రుణమాఫీ పై సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం తగదని అన్నారు. విజయ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ స్థానాలను కాపాడుకోవడం కోసం ఈ ధర్నాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఆయన 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో 6,121 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇప్పుడు ఆ నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. విజయ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు ప్రతి జిల్లాకు వెళ్లి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మేలు జరుగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 61 వేల కోట్లను రైతుల ప్రయోజనాల కోసం ఖర్చు చేసినట్లు వివరించారు. కేటీఆర్ పై విచారణ జరుగుతుందని, ఫార్ములా ఈ కేసు నుంచి దృష్టి మరల్చేందుకు కేటీఆర్ ఎత్తుగడలు వేస్తున్నారని, తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు మంజూరు చేసిందని బీఆర్ఎస్ నేతలు చెప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, గతంలో సాగు చేయని భూములకు కూడా పెట్టుబడి సొమ్ము ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**
**మమ్మల్ని సంప్రదించడానికి:**
**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com
**సంప్రదింపు నెంబర్: 9705770909**
**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొత్త రవి గుప్తా



**ఎల్బీ నగర్,ఫిబ్రవరి 18( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ సర్వసభ్య సమావేశం జరిగినది ఈ సర్వసభ్య సమావేశంలో 2025 2027 కి గాను అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని చర్చించడం జరిగినది ఈ చర్చలనే భాగంగా ఎల్బీనగర్ వాస్తవ్యుడైన కొత్త రవి గుప్తా ను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికల అధికారి మంచి కంటి రమేష్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగభూషణం గుప్త, గౌరవ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్త, కోశాధికారి ఉప్పల నగేష్ గుప్త, మరియు ముఖ్య సలహాదారుల ను సమక్షంలోఎన్నుకోవడం జరిగినది . ఈ సంధ్భంగా కొత్త రవి గుప్త మాట్లాడుతూ ....పేద ఆర్యవైశ్యుల బాధలు నాకు తెలుసు అన్నారు పేద ఆర్యవైశ్యులలో ఎవరైనా మంచిగా చదువుకొని ఉన్నత చదువుల గురించి పైసల్ లేక బాధపడే వారికి తన వంతు సహాయం చేస్తానన్నారు అలానే వైద్యం వివాహం మరే ఏ ఇతర సమస్యలు తన దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మరియాల రాజు కాసం నాగరాజు పురుషోత్తం మొగుడంపల్లి ప్రవీణ్ బొమ్మిడి సత్యం జయారపు రవీందర్ అంజయ్య కేతవరపు రమణ చిలువేరు శేఖర్ కాసం చంద్రశేఖర్ ఉడుతా శ్రీనివాస్ ఉప్పల విజయ్ ఉప్పల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ మక్తల్ సీఐ, కానిస్టేబుళ్లు




**మక్తల్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మక్తల్ సీఐ చంద్రశేఖర్ మరియు కానిస్టేబుళ్లు శివారెడ్డి, నరసింహులు మంగళవారం ఏసీబీ వలలో పడిన ఘటన కలకలం రేపింది. ఓ కేసు విషయంలో 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ నేతృత్వంలో అధికారులు వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సీఐ చంద్రశేఖర్ మరియు కానిస్టేబుళ్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న ఏసీబీ అధికారులు, వారి ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మహబూబ్నగర్ జిల్లాలో పోలీస్ శాఖలో విస్తృత చర్చకు దారితీసింది. ప్రజల్లో అవినీతిపై నిరసన వ్యక్తమవుతోంది, అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**– ఎస్సై భోగం ప్రవీణ్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రంలో ఎస్సై భోగం ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది రాజు, బాబురావు లతో కలిసి వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. హెల్మెట్ దరించకుండా,సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపడం,వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోవడం,మద్యం సేవించి వాహనాలు నడపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ,అందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

# సీఎం ఎ.రేవంత్ రెడ్డికి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధుల అభినందనలు



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడంలో చొరవ చూపినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించి, కమిషన్ నివేదికను కేబినేట్, శాసనసభలో ఆమోదింపజేయడంపై ఫోరం ప్రతినిధులు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసిన ప్రతినిధి బృందంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. కాశీం, ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్, తెలంగాణ యూనివర్శిటీ ప్రొఫెసర్ నంద్రు మోహన్ బాబు, మహాత్మా గాంధీ యూనివర్శిటీ ప్రొఫెసర్ మద్దిలేటి మధు, ప్రొఫెసర్ మేడి శ్రీను, ప్రొఫెసర్ కొర్రెముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా, ఫోరం ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ చొరవతో ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కారమవుతాయని మరియు ఈ నిర్ణయం సమాజంలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# షాద్ నగర్ లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో ఘరానా మోసం..

-సుమారు కోటి రూపాయల టోకారా..
-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు..
-కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు..
-నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్ సెల్ ఫోన్ స్వాధీనం..
-నిందితుడి అరెస్టు రిమాండ్..



షాద్ నగర్, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

: గోల్డ్ స్కీమ్ మరియు చిట్టీల వ్యాపారంతో ఘరానా మోసానికి పాల్పడిన వ్యక్తి ని షాద్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల అంకిత్ జువెలరీ యజమాని అవుసుల నరేష్ అనే వ్యక్తి లక్ష్మీనరసింహ గోల్డ్ షాప్ మరియు చిట్టీల వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. తనకు తెలిసిన కొంతమంది వ్యక్తుల బంగారం షాప్ లను చూపించి గోల్డ్ స్కీమ్ మరియు చిట్టీల పేరుతో జనాలకు మాయ మాటలు చెప్పి నమ్మించి నెలకు ?1000 చొప్పున 20 నెలలు కట్టాలని అలాగే బంగారం వస్తువులు తయారు చేస్తానని ముందుగానే 8 తులాల బంగారానికి గాను డబ్బులు తీసుకునేవాడు. ఇలా గోల్డ్ స్కీమ్ చిట్యాల వ్యాపారంతో వచ్చిన డబ్బు మొత్తాని దండుకొని తిరిగి ఇవ్వద్దని భావించి సుమారుగా కోటి రూపాయలతో పరారయ్యాడు. దీంతో తేదీ :02- 09.2024 కావలి ప్రభాకర్ అనే వ్యక్తి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా ఈ నెల 17 - 02- 2025 నాడు కేసును ఛేదించి నిందితుడు అవుసుల నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ షాద్నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసును విచారణ అధికారి వెంకటేశ్వర్లు డిఐ క్రైమ్ డిఎస్ఐ శివారెడ్డి మరియు క్రైమ్ టీం మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు మరియు రఫీ కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించారు వారికి తగిన రివార్డులు అందించి అభినందించడం జరిగింది.

# ఆమనగల్‌లో రైతు దీక్ష పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ పిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఆమనగల్‌లో రైతు దీక్ష నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ దీని పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**బీఆర్ఎస్ పాలనలో అవినీతి - కాంగ్రెస్ విమర్శలు**

ఠాగూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పేరిట ప్రభుత్వ ధనం దుర్వినియోగానికి గురైందని ఆరోపించారు. వ్యవసాయానికి సంబంధం లేని భూములకు, రహదారులకు, గుట్టలకు కూడా రైతుబంధు మంజూరు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. అలాగే, దళితబంధు పథకం కేవలం ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న కొందరికే పరిమితమైందని, నిజంగా అర్హులైన పేదలకు న్యాయం జరగలేదని విమర్శించారు.

**ప్రజలకు చేసిన హామీలు అమలు చేసారా?**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ దాన్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మాటలు నేటికి అర్థంతరంగా మారిపోయాయని అన్నారు. పదేళ్ల పాలనలో రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయడంలో విఫలమయ్యారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు.



**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యారంటీల అమలు**

ఠాగూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 13 నెలల వ్యవధిలోనే పలు సంక్షేమ పథకాలు అమలయ్యాయని స్పష్టం చేశారు. గ్రూప్-1 ఉద్యోగాల నియామక ప్రక్రియ మొదలైందని, ఆరు గ్యారంటీలను దశల వారీగా అమలు చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, అగ్రగామి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు.

**బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకం!**

ఠాగూర్ బాలాజీ వ్యాఖ్యలు మరింత ఆసక్తికరంగా మారాయి. "బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తమ ఉనికిని కోల్పోయే భయంతో ఇలాంటి దీక్షలు చేస్తోంది. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, ప్రజలు అంత సులువుగా మోసపోవరు!" అని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం మిన్నంటుతోంది. ఒకవైపు ప్రభుత్వ విధానాలను సమర్థించుకుంటూ బీఆర్ఎస్ దీక్షలు చేపడుతుండగా, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనలో జరిగిన లోపాలను ఎత్తిచూపుతోంది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ రాజకీయ ఆరోపణలు మరింత ఉద్ధృతం అవ్వొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నపాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



రాయపర్తి,18ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

:వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను.ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయన్నారు. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది.కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుందన్నారు.గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని అన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నర్సరీ గార్డెన్లో ఘనంగా చిత్తనూరి శ్రీనివాసు జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు 5 ఏ ఎం వాకర్స్ ఆధ్వర్యంలో రిపోర్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ జన్మదిన సందర్బంగా తిరుమల నర్సరీ గార్డెన్ లో చాలా పెద్ద ఎత్తున జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లూ సుధాకర్ రెడ్డి, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలాభిందేల మల్లయ్య, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మండ విక్రమ్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, తోట లాలయ్య,జనం సాక్షి రిపోర్టర్ మధు, టీచర్ వీరాస్వామి, ఎల్ఐసి రాజేందర్,పూర్వ విద్యార్థులు లెనిన్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

### అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

# స్టార్టప్‌లకు తెలంగాణ ప్రోత్సాహం

### గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం



**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

స్టార్టప్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ పౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి. ÷ూర్కెట్ యాక్సెస్ తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయను

# ప్లాస్టిక్ కవర్ల నిషేధం కోసం కఠిన చర్యలు

### -వాడితే రూ. 500 నుంచి రూ. 5 వేల వరకు జరిమానా




**మహబూబ్‌నగర్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడితే రూ. 500 నుంచి రూ. 5 వేల వరకు జరిమానా విధిస్తామని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతు లావణ్య హెచ్చరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో కొత్తూరు పాత మున్సిపల్ చైర్‌పర్సన్ తడి, పొడి చెత్త, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త వాహనాలకు ఇవ్వాలని సూచించారు. చెత్తను వేరుచేసి ఇవ్వడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ 120 మైక్రాన్లు కన్నా ఎక్కువ మందం ఉన్న ఎ÷-లాస్టిక్ కవర్లను వాడాలన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారులు, దుకాణ యజమానులు ఈ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ సోమ్లా నాయక్, నాయకులు సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్, మహిళా సంఘం సభ్యులు, దుకాణ యజమానులు, వీధి వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్‌లోకి టెస్లా ఆగమన సంకేతాలు

### -రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి





**న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత ఈవీ మార్కెట్‌లో ప్రవేశించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న టెస్లా సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సిబ్బంది నియామకాలను ప్రారంభించింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో వివిధ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్టు లింక్డ్ఇన్ వేదికగా ప్రకటించింది. దీంతో టెస్లా రాక ఖాయమైంది. ఇటీవలే ప్రధాని మోడీ, ఎలన్ మస్క్ మధ్య చర్చలు సాగాయి. తరవాత ఈ ప్రకటన వెలువడింది. టెస్లా ప్రకటన ప్రకారం, సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతోంది. మగిలిన పోస్టులకు నియామకాలు ముంబైలో చేపడుతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్లా భారత్‌లో నియామకాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. టెస్లా సంస్థ కొన్నేళ్లుగా భారత విపణిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. 40 వేల డాలర్లకు పైబడిన ఖరీదైన కార్లపై భారత్ ఇప్పటివరకూ 110 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీని విధించింది. ఇటీవల దీన్ని 70 శాతానికి తగ్గించింది. భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ చైనాతో పోలిస్తే చిన్నదే అయినా టెస్లాకు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారింది. భారత్‌లో గతేడాది లక్ష యూనిట్ల విద్యుత్ కార్లు విక్రయం కాగా చైనాలో ఈ సంఖ్య ఏకంగా 11 మిలియన్లు. అయితే, దశాబ్దం తరువాత తొలిసారిగా టెస్లా కార్ల అమ్మకాలు తగ్గాయి. దీనికి చెక్ పెట్టేందుకు భారత మార్కెట్‌లో ఎంట్రీకి టెస్లా ప్రయత్నిస్తోందని సమాచారం. ఇటీవల డోనాల్ట్ ట్రంప్‌తో సమావేశం అనంతరం ప్రధాని మోదీ అమెరికాతో వాణిజ్యలోటుపై దృష్టి పెట్టేందుకు అంగీకరించారు. రక్షణ రంగ కొనుగోళ్ల పెంపు, ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్ వంటివి తెరపైకి వచ్చాయి. ఇక ట్రంప్ కేబినెట్‌లో కీలకంగా మారిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే, మస్క్ వ్యక్తిగత హోదాలో మోదీని కలిశారా లేక అమెరికా ప్రభుత్వం తరుపున సమావేశమయ్యారా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు ప్రాధాన్యం పెరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ, ప్రభుత్వ అవసరాల మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఇటలీ ప్రభుత్వ కమ్యూనికేషన్ కోసం స్పేస్‌ఎక్స్ సేవలు వినియోగించు కునేందుకు చర్చలు జరుగుతున్నట్టు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌తో ఇటలీ ప్రధాని సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

# బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ పోరుబాట

### - పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్




**మహేశ్వరం, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ పోరుబాట కార్యక్రమం చేపట్టింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు అందెల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బదంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1, 2 బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు కాలనీల సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళనకు దిగారు. శ్రీరాములు అందెల మాట్లాడుతూ, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నప్పటికీ, పలు కాలనీలు ఇంకా డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య మరియు మంచినీటి సమస్యలతో బాధపడుతున్నాయని తెలిపారు.

తెలంగాణలో అత్యధిక పన్నులు చెల్లించే కార్పొరేషన్ అయినా, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని శ్రీరాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ సాయి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటూ గత రెండు సంవత్సరాలుగా ప్రజలు ఎమ్మెల్యే మరియు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ, సమస్య పరిష్కారం కాలేదని, దానికి కారణం నాలా కబ్జాలు అని చెప్పారు. ఈ కబ్జాదారులకు సబితా ఇంద్రారెడ్డి అండగా ఉండడం వల్ల, సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు.

సంఘటనలో పాల్గొన్న బీజేపీ నేతలు మరియు కాలనీవాసులతో కలిసి శ్రీరాములు అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, లేకపోతే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ మరియు రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడి నడికుడ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రష్యా అధినేత పుతిన్‌తో భేటీ

### -ఉక్రెయిన్ శాంతి చర్చలపై ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

త్వరలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అవుతానని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కొన్ని రోజుల్లో అమెరికా-రష్యా మధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌పై శాంతి చర్చలు జరగనున్నాయి. అయితే ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపడతున్నారంటూ వస్తున్న విమర్శలపై ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చల్లోనైనా జెలెన్‌స్కీ భాగస్వామి అవుతారని ట్రంప్ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీ కానున్నట్లు చెప్పారు. ఆయన ఎ÷-లోరెడాలోని డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'కచ్చితమైన సమయం అనుకోలేదు.. కానీ, తొందర్లోనే జరుగుతుంది' అని విలేకర్లతో పేర్కొన్నారు. మరోవైపు అమెరికా-రష్యా చర్చలకు దూరంగా ఉన్న బ్రిటన్ భిన్నమైన ప్రకటన చేసింది. ఆ దేశ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ అవసరమైతే ఉక్రెయిన్‌లో తమ సేనలు బరిలోకి దిగుతాయని అన్నారు. ఐరోపా దేశాల అత్యవసర సమావేశానికి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇది ఉక్రెయిన్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాదు. ఐరోపా ఉనికికి కీలకమైంది. సుదీర్ఘకాలం కాలం పాటు ఉక్రెయిన్‌లో శాంతి, సురక్షితను కాపాడటం చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే శాంతిచర్చల దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగడం ఆసక్తి రేపుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇప్పటికే ఆయన ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్‌కు అమెరికా సాయం నిలిచిపోవడం వల్ల తలెత్తే పరిణామాలపై ఇప్పుడు ఈయూ దేశాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత తమ భద్రతకు ముప్పు తలెత్తవచ్చన్న ఆందోళన ఐరోపా దేశాల్లో ఉంది. రష్యా కన్ను తమపై పడే అవకాశం ఉందని అవి భావిస్తున్నాయి. చర్చలపై ట్రంప్ దృష్టిసారించగా ఇయు దేశాలు సోమవారం పారిస్‌లో అత్యవసరంగా సమావేశం కాబోతున్నాయి. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం యుఎఇకి చేరుకొన్నారు. భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. రష్యాతో చర్చల కోసం సౌదీ అరేబియాకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్‌వాల్ట్జ్ కూడా రియాద్‌కు ప్రయాణమయ్యారు. ఈసందర్భంగా రియాద్‌లోని కొందరు అధికారులు మాట్లాడుతూ ఈ చర్చలకు వేదిక కావడంతోపాటు.. మధ్యవర్తిత్వంలోను తమ దేశం కీలకపాత్ర పోషించనుందన్నారు.